# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES









అచ్చంపేటలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల

## 'గులాబీ' జెండాను గుండెల్లో పెట్టుకున్నారు..

- అచ్చంపేట ప్రజల రుణం తీర్చుకోలేనిది
- చివరిశ్వాస వరకు ఈ ప్రాంతసేవకే పనిచేస్తా
- లక్షమందితో సీఎం సభ నిర్వహిస్తాం
- ప్రతిపక్షాలకు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్ నాయకులతో సన్నాహక సమావేశం

8



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం

## ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా..

- సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

8

# పేదింటికి భరోసా

## గులాబీ మ్యానిఫెస్టో అద్భుతం

- కేసీఆర్ బీమాతో ప్రతి కుటుంబానికి బీమా
- తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఉచిత ఆరోగ్య బీమా
- ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ఇన్సూరెన్స్
- ప్రభుత్వమే చెల్లించనున్న ప్రీమియం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన సీఎం కేసీఆర్
- ప్రభుత్వ హామీతో ప్రజల్లో పెరిగిన భరోసా
- ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ప్రయోజనం

బీఆర్ఎస్ సర్కారు ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలను అమలుచేస్తున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. కొత్త వాటికి శ్రీకారం చుడుతున్నది. సీఎం కేసీఆర్ మాట ఇచ్చాడంటే తప్పకుండా అమలు చేస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉన్నది. ఈ క్రమంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఇందులో అతి ముఖ్యమైనది 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా'.. ఈ పథకం కింద తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించడంతోపాటు ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించింది. ఏ కారణం చేత మరణించినా ఇన్సూరెన్స్ చెల్లించేలా చర్యలు తీసుకోనున్నది. ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ఈ పథకం కింద లబ్ధి చేకూరనున్నది. ఇలాంటి నిర్ణయం గతంలో ఏ ప్రభుత్వానికి రాలేదని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని, బీఆర్ఎస్‌కే తమ పూర్తి మద్దతు అని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



4 & 5



మర్రికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

## బీఆర్ఎస్‌లో ఎన్నికల జోష్

- కందనూలులో ఇంటింటికీ కార్యకర్తలు
- అచ్చంపేటలో గడపగడపకూ జీబీఆర్
- కొల్లాపూర్, కల్వకుర్తిలో సమావేశాల సందడి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి గులాబీ శ్రేణులు

IV

నాగర్‌కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలో ఎన్నికల జోష్ నెలకొన్నది. ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడడంతో జిల్లాలోని అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో సందడి మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలే అభ్యర్థులుగా ఉండటం బీఆర్ఎస్‌కు అదనపు బలం కానున్నది. అచ్చంపేటలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు వేగవంతం చేశారు. కందనూలులో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రికి మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కొల్లాపూర్, కల్వకుర్తిల్లోనూ ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించి అండగా నిలవాలని ప్రజలను కోరుతున్నారు.

*- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)*


